సంగీత గంగోత్రి

సంగీతావిర్భావాన్ని చిత్రించు సంగీత రూపకం.

రచన, సంగీతం

డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు

B.SARAT CHANDRA
501, M.V.B. Raja Apartments
Opp. Shanthi Arsham, Beach Road,
Lason Bay Colony, VISAKHAPATNAM - 17
Ph. 0891 2709844

హేమచంద్ర
92473 87192

సంగీత గంగోత్రి

సంగీతావిర్భావాన్ని చిత్రించు సంగీత రూపకం.

రచన, సంగీతం : డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు

ఆరంభ బృందగీతి : (శ్రీరాగం – ఆదితాళం)

జగజ్జ్యోతి ఓంకారమయం జగద్గేయ మోంకారమయం ॥ (పల్లవి)
శివశక్తులనరనారీ దంపతి సమాయోగమే ఓంకారం ! (అనుపల్లవి)
అనంతకోటీ బ్రహ్మాండంబుల అనిరామచలన మోంకారం
భూతవర్తమాన భవిష్యత్తుల పూర్ణ కవచమే ఓంకారం ॥
బిందుజనన కారణమగు నాదమె పరబ్రహ్మమోంకారము
పరబ్రహ్మ మహిషిశక్తి అనాది నా దబిందు వలయోంకారం ॥ ॥జగజ్జ్యోతి॥
జగచ్చలనమే స్వయం వ్యాప్తమౌ మహాగేయకావ్యం
స్త్రీ పురుషతత్త్వ కారణబిందువు, ప్రణవనాదమదె ఓంకారం
మేరువు మొదలుగ కన్యాకుమారి వరకు భరతభూమి!
భారతీయులై మానవదానవులొకటయిన భూమి !
ఇంద్రాదులు కేవల దిక్పాలకులయినట్టి యుగము !
ప్రజాపతీ నారాయణ రుద్రులు విశ్వైకరక్ష
సృష్టిస్థితిలయముల త్రైలోక్యమ్మేలినయుగమ్ము !
దక్షయజ్ఞానంతరమ్ము యజ్ఞ భోక్తలయిన యుగము !
ఆభీర శబరకిరాత భిల్లనిషాదాది దేశి

జనమ్ములకు సదాశివుడు మనోవికాసము కలుగగ
అరువది వేల శ్లోకమ్ముల ఆదినాట్య వేదమొసగె !
ప్రజాపతి బ్రహ్మదాని పంద్రెండు వేలకు కుదించి
నాట్యవేదముగ అమర్చి భరతమునికి ప్రసాదించె !
అదియె నాట్యశాస్త్రమాయె నారువేల శ్లోకములతో
దేవదనుజ మానవ గంధర్వ కిన్నరాదులైన
భారత ప్రజలకదియే గీతనాట్యరంగప్రద !

నటి : బ్రహ్మలోకమ్మున శచీపతి నాయకత్వమున సురబృందము బ్రహ్మకడకేగి ప్రార్థించిరి. భక్తి వినయములొప్పనిట్టుల

ఇంద్రాదులు : వినుటకును కనుటకును వీలయి వినోదము కలిగించునాటను ప్రసాదించుము సర్వ వర్ణ ప్రయోగ్యమ్మగు వేదమొక్కటి! సర్వజీవ పితామహా! స్రష్టా! విరించి! సరస్వతీపతి !

బ్రహ్మ : సర్వశాస్త్రార్థ సంపన్నము, సర్వశిల్ప ప్రవర్తనము, సోపదేశము, అర్థధర్మయశస్కరము, ఆదర్శదీపము నాట్యవేదము సృష్టిచేసితి సేతిహాస ప్రమోదదాయిని! పాఠ్యముల ఋగ్వేదమిచ్చెను, సంగీతమ్మును సామవేదము అభినయమ్మును యజుర్వేదము, అధర్వణము రసములనిచ్చెను! భరతముని సంప్రయోగమ్మున పడయగలదు త్రిలోకప్రస్తుతి !

భరతుడు : దుఃఖార్తానాం శ్రమార్తానాం శోకార్తానాం తపస్వినాం
విశ్రాంతి జననం కాలే నాట్యమే తద్భవిష్యతి !
(దుఃఖార్తులకును శ్రమార్తులకునూ శోకార్తులకును తాపసులకునూ విశ్రాంతి దాయకముకాగలదు. ఎల్ల యుగమ్ములందు నాట్యకళ!)

సూత్రధారుడు: మేధావులౌ ఋషీశ్వరుల దైవావేశ దర్శితమ్ము

వేద జనిత సంగీతము విధాతయో బ్రహ్మ నియతి !
ఆ పద్ధతి మార్గ – అదే ఆర్షేయము – గాంధర్వము!

భరతుడు(సీసగీతి): మూడుస్థాయులు – ఒక స్థాయి నేదుస్వరము
విరువదియు రెండు శ్రుతులలోనిమిడి యుండు,
అవియు నమరు వేర్వేరు శ్రుత్యంతరాల
మూడు, రెండు, నాలుగు నాల్గు మూడు రెండు
నాల్గు శ్రుతులలో రిషభగాంధార మధ్య
మములు పంచమధైవతాల్ మరి నిషాద
షడ్జములు శుద్ధ స్వరములై సరిగమపద
ని, యను సంజ్ఞల చెలగును నియతి తోడ –
కలసివచ్చు చుట్టరికము కలసిరాని
చుట్టరికము స్వరమ్ముల పట్టియుంచు !

(ఆటవెలది) : షడ్జ పంచమముల సందున పదమూడు
శ్రుతుల పంచమంపు చుట్టరికము !
నాల్గు మూడు రెండు కల్గగ తొమ్మిది
శ్రుతుల మధ్యమంపు చుట్టరికము !
నడుమ పంచమంపు నాలుగు శ్రుతులతో
ఇవల నవల తొమ్మిదేసి శ్రుతులు !
ఇన్ని శ్రుతులు చేరి ఇర్వదిరెండగు
అపుడెస్థాయిలోని హాయి యొసగు!

నటి : శిక్షా శాస్త్రమ్మున నారదముని వైదిక సప్తస్వరముల నెయ్యవి
లౌకిక గాన ప్రయోగమందున ఎట్లు పరిణమించెనో వివరించె !

నారద : సామగాయకుల ప్రథమ స్వరమే లౌకిక వేణువునందు మధ్యమము!

అందలి ద్వితీయ మందు గాంధార మట తృతీయ మిచ్చట రిషభం!
అందలి చతుర్థ మిందు షడ్జము, అవరోహణగతి నారవది వక్ర
గతినిషాద, మేడవది పంచమము !

సూత్రధారుడు: పశుపక్షుల ప్రకృతి సహజభాషలు లౌకికగానము నందలి సప్త
స్వరములకెట్లుల మూలమయ్యెనో నారదమునియే తొలుత వచించె!

శిక్షాశాస్త్రశ్లోకం :

షడ్జం వదతి మమూరః (అనుకరణ)
గావోరంభన్తి చర్షభః (అనుకరణ)
అజావికేతుగాంధారః (=) క్రౌంచోవదతి మధ్యమమ్ ॥ (అను)
పుష్పసాధారణే కాలే కోకిలావక్తి పంచమమ్ ।(–)
అశ్వస్తు ధైవతంవక్తి (=) నిషాదో వక్తి కుంజరః ॥ (=)

సూత్రధారుడు: (కందపద్యం)

మాటయు పాటయు నొకటిగ
ఆటను కలగలిపి పాడు నాదిమ మనుజుం
డాటవికస్థితి, తన సతి,
సాటి హితులు, బంధుజనులు సంతసమందన్ ॥

(తొలి ఆటవిక దంపతుల యుగళగీతం)

వేటపాట : సింగడేట కెడితేనీ – సింగి యెంట యెడతాది
యిల్లు సింగడెక్కిడితే – అమ్ములందిస్తాది సింగి ॥
(బృహద్దేశిలో – ఆంధ్రి– ఆటవిక స్వరాలు)
ఆ పక్క కాయి – యీ పక్క కాయి
యెయ్యి యెయ్యి రాయి – పొదలో పడతొయ్యి
చెదరగొట్టు పొదను – బెదరగొట్టు అడివి పంది

తియ్యి తియ్యి గొయ్యి - రాళ్ళతో ఆకులతో కప్పివెయ్యి గొయ్యి
పందిని పడతొయ్యి !!

నెత్తురు ధారా చిమ్మాలి గుండె (-)

ఎముకల్లు గిరాలి ఏడేడికండా

నరాల మెలికల్లు సాపుసెయ్ బండా

టింగని మోగించరా తిపిరిదండె ! (టిం టిం టిం టిం)

సూత్రధారుడు: మాహేశ్వరాదాగతాని

మాహేశ్వరాణి సూత్రాణి

తాండవ నృత్య సమయే

శివేన నవ పంచవారం

తాడితాయాధక్కాయాః

సకాశాదుత్పన్నాని - మాహేశ్వరసూత్రాణి !

క్రమసంఖ్య	డమరుజతి	శ్రీ కంఠంలో సూత్రాలు	స్వరసూత్రాలు	గాత్ర వాద్య
1.	తకతోం	అఇఉణ్	సరిగా	
2.	తధిం	ఋలృక్	-	
3.	తోంతోం	ఏఓఙ్	మప	
4.	తోంతోం	ఐఔచ్	దనీ	
5.	తధిమితక్	హయవరట్	-	
6.	తోం	లణ్		
7.	తకధిమితోం	ఞమఙణనమ్		
8.	తధిం	ఝభఞ్		
9.	తకతోం	ఘఢధష్		
10.	తకధిమితోం	జబగడదశ్		

11.	తకఝుణుతతకతోం	ఖఫభఠధచటతవ్
12.	తధిం	కపయ్
13.	తకతోం	శషసర్
14.	తోం	హల్

శ్లోకం : అంగికం భువనం యస్య వాచికం సర్వవాఙ్మయం
ఆహార్యం చంద్రతారాది తం వందే సాత్వికం శివం
(నందికేశ్వరుడు)

బృందగీతం : ఆదిమనరుడే హరుడేనో! ఆది దైవతము శివుడేనో!
అక్షరమాలకు సప్తస్వరాలకు
హరుని డమరులయ జతులె ఒరవడులు!! ఆదిమనరుడే ॥
కైలాసమేరు కందరాలలో తాండవమాడే నటరాజే
డమరు వాద్యమనోహారిపురారి, గజచర్మాంబర ధరుడేనో!!
బ్రహ్మవిష్ణులకె పరీక్ష పెట్టిన ప్రథమ దైవతమ్మతడేనో
ప్రథమమనుజ సంఘమున నాటవికశాంబరీభిల్లుడతడే నో
మూలానక్షత్రమె (కుండలినికి) జగజ్జనని మూలాధారమ్మగుపీఠం
సహస్రార సంస్థితారుద్రయే రుద్రదైవతస్థిత పీఠం!!
ఆదిమనరుడే హరుడేనో! శివశక్తులె ఆదిమిథునమో!!

సూత్రధారుడు, నటి :
శివశక్తి గళమ్ములు,
రాగాలాపమ్ములు
పురాణసతీపతుల జంట
ప్రణవస్వరితమ్ములు !

సూత్రధారుడు:అస్తిబ్రహ్మ చిదానందం, స్వయంజ్యోతిర్నిరంజనమ్
శివశక్తి సమాయోగాత్ రాగాణాం ఉద్భవోభవేత్
(సాంబశివ తాండవగీతి - భైరవరాగం (17 మేళకర్త) = చాపు

పల్లవి : ఆడే మేరు శిఖరి సాంబశివుడు
సంధ్యా తాండవమంచికాధవుడు !

చరణం : నంది నారదుల్ ప్రమథగణాలు
అందుకొని దేశిజతులాలపించగ - బ్ర
హ్మేంద్రులు తాళము వేణువు పట్ట -
పేంద్రుడు మార్గంగికుడుగ తైయని
ధాథైధైయని థాధైయని ॥ ఆడే॥

చరణం : అంబరంబంటె అయిదు ముఖాలు !
అయిదు ముఖముల అయిదు రాగాలు !
అంబముఖమున ఆరోరాగం
అన్నిదిశలు వ్యాపించె రాగాలు !
సద్యోజాతమ్ము, పాడెభైరవము!
శ్రీరాగము తత్పురుషము !
వామదేవము పాడె వసంతము
పంచమ ఆలపించెన ఘోరము
మేఘరాగమ్ముపాడె నీ శానము
అంబనట్ట నారాయణీ పాడె !
ఆరు ముఖముల నారు రాగాలు
అన్నిదిశల వ్యాపించె రాగాలు !!

భైరవం =స రి గ మ ప ద ని స - స దా ప మ గా రి స ॥
1 3 1 2 3 2 1 3

వసంతం =రి స గ మ ద ని స - స ని ద మా గ మ ప మ గ రి సా
1 3 1 2 3 3 2 1 3 1 1 3 1

పంచమ =(22) స రి ద ద ప ని సా - స ని ద ప మ గ రి సా

స రి ద ద పా మ గ రీ - ద ప ని సా ని ద ప - ని స గ రి సా

-

మా గ రి స ని ద ప - ప ద ప ని ద ప మ గ రి స

మేఘ = (మాధ్యమావతి)

నట్టనారాయణి= (28) స రి గ స రి మ ప ద సా స ద ప మ గ రి సా
2 3 2 1 2 1 3 2

సూత్ర(8) : ఇతిహాస కావ్యముల ద్వారా సాహిత్య సంపదను దేశమంతట
వెదజల్లిన మహాకవులు, ఋషులూ వాల్మీకి వ్యాస కాళిదాసులు
వారి వలెనె భారతీయ సంస్కృతి సమగ్ర వ్యాప్తికి కారకులు
నారదభరతమతంగ యాష్టికులు, కశ్యపహనుమాదిలాక్షణికులు!

నటి (6) : ముని భరతుని కాలమందు రాగములను జాతులనిరి !
సప్తస్వరమూర్ఛనలను సప్తశుద్ధజాతులనిరి!
వాల్మీకికి శిష్యులైన లవకుశులా యేడు శుద్ధ
జాతులలో రామకథను మార్గవిధానశైలిలో
రామసభను పాడిరంచు రామాయణమందు కలదు !

సూత్ర : శుద్ధ స్వరాలమర్చిన శుద్ధ జాతులేడు
వికృతస్వరాలతో పదకొండు వికృత జాతులు
ఏడు శుద్ధజాతుల వైదికగానము పరిపుష్టము
వికృత జాతులానాటి వైదికేతరుల సొత్తు !

అవి, ఇవి చేర్చిన భరతుడు తొలి సమైక్య సాధకుడు
అంతరకాకలీస్వరాలు వైదికేతరుల సంపద !
మధ్యమగ్రామ గాంధారమూర్ఛన ఆనాటిది ఆంధ్ర ॥

శాతవాహనుల నాటి ఆంధ్రజాతి కానుక అది !
నేటి కళ్యాణిరాగ బీజాలాంధ్రిలో వినబడతాయి.

గాయకులు : తరుణేందుకుసుమఖచితజటం
త్రిదిదనదీసలిల ధౌతముఖం
నగసూను ప్రణయం వేదనిధిం
పరిణాహితుహిన శైలగృహం
అమృతభవం, గుణరహితం
తమవని రవి శశి జ్వలన జలపవన
గగనతనుం, శరణం వ్రజామి
శుభమతికృత నిలయం !

సూత్ర : దేశ జనుల సంగీత నృత్యములు శాస్త్రీయతా గౌరవము నందినవి. క్రీస్తు శకం తొలి శతాబ్దులందు. క్రీస్తుశకం – 3, 5, 7, 10వ శతాబ్దులలో దేశం అంతటా ఆసేతు హిమాచలమూ ఒక మహెూద్యమం వ్యాపించింది. కోహలుడు, మతంగుడు వంటి భరతానుసారులైన మహర్షులు దేశం అన్ని ప్రాంతాలలోను సంచరించి, ప్రజల ప్రదర్శనలలోని దేశి కళలను, రాగాలను, ప్రబంధాలను, దేశి రూపకాలను పరిశీలించి, లక్షణ పూర్వకంగా తమ శాస్త్ర గ్రంథాలలోనికి ప్రవేశమిచ్చి వాటికి శాస్త్రీయతా గౌరవం కలిగించారు. ఆ రాగాలు ఆయా జన జాతుల కృషి ఫలితాలై వారి పేర్లతోనే గ్రంథాలలోకి ఎక్కాయి. వాటిని జాత్యాశ్రయ

రాగాలనవచ్చు. అవి, తొలి యుగాల ఆంధ్రీ, ఘూర్జరి, సౌరాష్ట్ర, బంగాళా, సైంధవి గౌడీ, మాళవి, మాళవగౌడా, కర్ణాటా, కాంభోజి, ముఖారి, భైరవి, అభేరి, ఆహిరీ, గంగాది భారతైక్యసాధకమూ లక్షణ బద్ధములై శాస్త్ర సమాజ గౌరవము నంది క్రీస్తు శకం తొలి శతాబ్దులందే రాసక్రీడా హల్లీ సకమూ శ్రీ గది తను భామా కలాపము. ఆసేతు హిమాచల భావంలో దేశసమైక్య భావ వ్యాపనలో దేశమంతటా దేవాలయములు తీర్థ పీఠపరివ్యాప్తి నందెను. ఘూర్జరి, సౌరాష్ట్ర, సైంధవి, మాళవ, గౌడ, బంగాళ, కర్ణాట, ముఖారి, కాంభోజి మొదలైనవి. మౌఖరీ ప్రజల రాగం ముఖారి. కాంభోజజాతి వారి రాగం కాంభోజి, భీరువాలనే భిల్ల జాతి వారి రాగం భైరవి. అభీరులనే గ్రామీణజాతి వారి రాగాలు ఆభీరి, ఆభేరి, ఆహిరి.

శ్రీగదితము, పారిజాతము, హల్లీసకము, రాసకము ప్రేరణము, కుండలి – వంటి ప్రాకృత భాషలలోను దేశభాషలలోను ప్రదర్శితాలయ్యే సంగీతనృత్య రూపకాలు. ఇవి ఆసేతు హిమాచలమూ అల్లుకొన్నాయి. ఆ సేతు హిమాచల భావమూ పుణ్యక్షేత్ర తీర్థయాత్రాటనము వంటి దేశ సమైక్యభావనలు వ్యాప్తి చెందడంతో ఆయా ప్రాంతాల రూపక ప్రదర్శకులు గాయకులు మిగిలిన ప్రాంతాలలో ఆయా రూపకాలకు రాగాలకు పరివ్యాప్తి లభించేటట్లు చేసేవారు.

సూత్ర పదిహేనవ దశకంలో అన్నమయ్య దేశిరూపక దర్శన ద్వారా సంకీర్తన రచనా సామర్థ్యము నాటక సర్జన దక్షత నందె ! 15వ శతాబ్దినాటికి అన్నమాచార్యులు ఆ విధమైన దేశిరూపక ప్రదర్శనల వల్ల ప్రభావితుడైనాడు ఆయన ప్రయోగించిన రెండు మూడు

జాత్యాశ్రయ రాగాలను -ముఖ్యంగా రూపక ప్రదర్శన ప్రాముఖ్యం కలవాటితో సంగీత గంగోత్రి అనే రూపకాన్ని సుసంపన్నంగా భావిద్దాము.

నటి : లంకకు పోయి సీతను చూచి రాముని చేరిన హనుమంతునితో రాముని సంవాద గేయమిదిగో.

(సైంధవిరాగంలో -కృష్ణ గోపీ సంవాదం - అన్నమయ్య సంవాదగేయం.)

శ్రీరామ హనుమత్ సంవాదం

ఘంటారవం

రామ : అపుడేమనె ఏమను మనెను !

హనుమ : తపమేవిరహపు తాపమనె ।

రామ : పవనజ ఏమనె? -పడతిమరేమనె
అవనిజ నిను నేమనుమనెను?

హనుమ : రవికులేంద్ర భారము ప్రాణములనె
ఇవలనెట్లు భరియింతుననె

రామ : ననునేమనె

హనుమ : ప్రాణము మన కొకటినె
తనకు నావలెనె తాపమనె
మనుకులేశ ప్రేమ ప్రవలన్ కూటమి
ఘన వెంకట గిరి కంటిననె ॥

డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు

1940 ఏప్రిల్‌లో ఆంధ్రవిశ్వకళాపరిషత్ - విశాఖపట్నంలో బి.ఏ. ఆనర్స్ (ఎమ్.ఏ) పట్టా పరీక్షలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడయినారు.

1980లో ఆంధ్ర విశ్వకళాపరిషత్, సంగీత, సాహిత్యములలో అభిజ్ఞతకూ, ప్రవీణతకూ మెచ్చుకోలుగా 'కళాప్రపూర్ణ' అనే గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

'ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర' అనే తెలుగు గ్రంథానికి 1961లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది, 1985లో దీని రెండవభాగం తెలుగు విశ్వవిద్యాలయం వారు ప్రచురించారు.

క్షేత్రయ్య, రామదాసులపై ఆంగ్లంలో రచించిన పుస్తకాలను కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించింది.

క్షేత్రయ్య రచించిన 160 తెలుగుపదాలకు ఆంగ్లానువాదం మద్రాసు స్వధర్మస్వారాజ్య సంఘంవారి సహాయంతో రజని ప్రచురణల ద్వారా Amours of the Divine Cowherd with Jingling అను పేర ప్రచురితమయింది.

ప్రసిద్ధ ఆధునిక జంటకవులైన శ్రీ వేంకటపార్వతీశ్వర కవుల 'ఏకాంతసేవ' అనే ఆధునిక భక్తి రసాత్మక పద్యకావ్యానికి Alone with the spouse Divine అను పేర ఆంగ్లానువాదము తిరుపతి తిరుమల దేవస్థానం వారు ప్రచురించారు.

1978 జనవరిలో ఆకాశవాణి బెంగుళూరు కేంద్ర నిర్దేశకుడుగా కృతకృత్యుడైన రజనీకాంతరావు - 1979 ఏప్రిల్ నుంచి 1982 ఏప్రిల్ వరకు 'శ్రీ వేంకటేశ్వర కళాపీఠం' ప్రత్యేకాధికారిగాను 1982 ఏప్రిల్ నుంచి 1985 వరకు ఆకాశవాణి, హైదరాబాదు, దూరదర్శన్‌లకు ఎమెరిటస్ ప్రొడ్యూసర్‌గాను, 1982 మే నుంచి 1985 మే వరకు రాజమండ్రి తెలుగు విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రంలో ప్రత్యేక సాహిత్యాచార్యుడు గాను పనిచేసి విశ్రమించారు.

రేడియో ప్రసారాలలో రజని రచించి నిర్వహించిన రూపకాలకు అంతర్జాతీయ, జాతీయ పురస్కారాలు లభించాయి.

1. కొండ నుంచి కడలిదాకా - గోదావరి నదిని గూర్చిన సంగీత రూపకం.
   'జపాన్ హెూసో కోహవై' - టోకియో రేడియో పురస్కారం (33000 ఎన్నులు)
   1971 (అంతర్జాతీయ పురస్కారం, ఆకాశవాణి, విజయవాడ)
2. జాతీయ పురస్కారం :
   1977 సంవత్సరానికి ఆకాశవాణి పురస్కారం 'మేఘసందేశం' జాతీయ పురస్కారం
   - పూర్తి సంగీత సంస్కృత రూపకం - ఆకాశవాణి బెంగుళూరు ప్రసారం